జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 107 బుధవారం 10 సెప్టెంబరు - 2025 పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



## ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం

ఢిల్లీ, సెప్టెంబర్ 9,(సందేశం టైమ్స్) : ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌గెలు పొందారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో 781 ఓట్లకు గాను మొత్తం 767 ఓట్లు పోలయ్యాయి. ఎన్డీఏ అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ 452 మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించారు. ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డికి 300 మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. 15 చెల్లని ఓట్లు నమోదయ్యాయి. దీంతో రాధాకృష్ణన్ 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.



## నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్‌రెడ్డి కీలక భేటీ

ఢిల్లీ, సెప్టెంబరు 9(సందేశం టైమ్స్) : తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో ఇవాళ (మంగళవారం) పర్యటించారు. ఈ క్రమంలో జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. రీజినల్ రింగు రోడ్డు(నార్త్ పార్ట్)కు సంబంధించి 90 శాతం భూ సేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర ఆర్థిక, కేబినెట్ అనుమతులు ఇప్పించాలని విన్నవించారు సీఎం రేవంత్‌రెడ్డి.జాతీయ రహదారులు, రోడ్డు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఇప్పించాలని కోరారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌కు అనగుణంగా రీజినల్ రింగు రోడ్డు (సౌత్ పార్ట్)కు అనుమతులు ఇప్పించేలా కృషి చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు రావిర్యాల - ఆమన్‌గల్ - మన్ననూర్ రహదారిని నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారిగా నిర్మించాలని సూచించారు.

అలాగే మన్ననూర్ - శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ - మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారిని జాతీయ రహదారిగా మంజూరు చేయాలని విన్నవించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకూ 12 వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారికి అనుమతి ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు సీఎం రేవంత్‌రెడ్డి.

## సీపీ రాధాకృష్ణన్..

## నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించారు: కిషన్‌రెడ్డి




ఢిల్లీ , సెప్టెంబరు9(సందేశం టైమ్స్) : ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు కిషన్‌రెడ్డి.

మీ జీవితం స్ఫూర్తిదాయకం..

'భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు. సాధారణ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి.. క్రమశిక్షణతో, అకుంఠిత దీక్షతో నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించి ఇవాళ ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన మీ జీవితం స్ఫూర్తిదాయకం. జార?ండ్, తెలంగాణ, పుదుచ్చేరి, మహారాష్ట్ర గవర్నర్‌గా మీరు అందించిన సేవలు గుర్తుండిపోతాయి. రాజకీయ, పరిపాలనా రంగంలో మీ నిబద్ధత, నిజాయితీకి మీరు చేసిన ప్రజాసేవకు ఈ పదవి సరైన గుర్తింపు. రాజ్యసభ చైర్మన్‌గా, ఉపరాష్ట్రపతిగా దేశ రాజ్యాంగానికి మరింత వన్నెతెచ్చేలా మీ పదవీకాలం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఫార్ములా ఈ-కారు రేసు కేసులో లై డిటెక్టర్ పరీక్ష చేయండి..కేటీఆర్ సవాల్

హైదరాబాద్, సెప్టెంబరు 9 (సందేశం టైమ్స్) : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకి సంబంధించిన నందినగర్‌లోని నివాసానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు (మంగళవారం) వెళ్లారు. ఈ క్రమంలో కేటీఆర్‌తో హరీష్‌రావు పలు కీలక అంశాలపై చర్చించారు.



ఏసీబీ కేసు ఇష్యూపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో...

## గ్రూప్-1 పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు



తెలంగాణ సెప్టెంబర్ 09(సందేశం టైమ్స్) : గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పున: మూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని కో ర్టు ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని స్పష్టం చేసింది. గ్రూప్-1 మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు, ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయకూడదంటూ ఎంపికైన అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి విదితమే.

## రేవంత్ మాటలు వింటే అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకొంటాయి



హైదరాబాద్, సెప్టెంబర్ 09(సందేశం టైమ్స్) : తెలంగాణ ముఖ్యమంత్రి, గుంపు మేస్త్రి రేవంత్ రెడ్డి.. గోబెల్స్‌కు తాతగా మారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు వింటే అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకుంటాయన్నారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నీళ్లతోనే సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ ప్రాజెక్టును చేపట్టారని ఎద్దేవా చేశారు. మూసీకి ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ నీళ్లు వస్తున్నాయని రేవంత్ వచ్చి అబద్ధాలు చెప్పారంటూ మండిపడ్డారు.

కాళేశ్వరం ప్రాజక్టులో భాగంగానే మల్లన్నసాగర్‌కు నీళ్లు వస్తున్నాయన్నారు హరీష్ రావు. కేసీఆర్ నిర్మించిన మల్లన్నసాగర్ హైదరాబాద్‌కు వరంగా మారిందని స్పష్టం చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కవిత సంచలన కామెంట్స్..

హైదరాబాద్, సెప్టెంబర్ 09:(సందేశం టైమ్స్) ఉపరాష్ట్రపతి ఎన్నికపై జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి గెలవాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్ రెడ్డి వన్నె తెస్తారని పేర్కొన్నారు. రాజ్యాంగం పట్ల జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అంకితభావం ఉందన్నారు. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ





మిగతా 2లో...

సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళు లర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు కవిత.

## బాలాపూర్ గణేషుడికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం..!

సెప్టెంబర్ 09(సందేశం టైమ్స్) :వినాయక చవితి అంటేనే తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ఒక్కరికీ ఖైరతాబాద్ బడా గణేష్, బాలాపూర్ లడ్డూ వేలం పాట కచ్చితంగా గుర్తుకువస్తాయి. భక్తుల అంచనాలకు తగినట్లే ప్రతి ఏడూ సరికొత్త శోభలతో అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రులు జరుగుతాయి. ఈసారి బాలాపూర్ లడ్డూ వేలం పాటకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 38



మంది వేలంలో పాల్గొన్నారు. వేలం పాట ప్రారంభ ధర రూ. 1,116గా ఉండగా చివరికి రూ. 35 లక్షల వద్ద ముగిసింది.

మిగతా 2లో...

# ఫార్ములా ఈ-కారు రేసు కేసులో లై డిటెక్టర్ పరీక్ష చేయండి..కేటీఆర్ సవాల్

ఫార్ములా ఈ-కారు రేసు కేసులో (%ఖీశీతీఎబశ్రీఖ జు ఝతీ ఋఎవ ఝంవ%) మాజీమంత్రి కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఇతర అధికారులు బీఎల్ఎన్ రెడ్డి, కిషన్‌రావు, ఎఫ్ఈవోలను ప్రాసిక్యూట్ చేసేందుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చారు. అయితే, ఈ విషయంపై కేటీఆర్ స్పందించారు. మళ్లీ చెబుతున్నా ఫార్ములా – ఈ కేసులో ఏమీ లేదని... అదో లొట్ట పీసు కేసు అంటూ విమర్శించారు. తాను ఇక్కడే ఉంటానని, ఎవరైనా వచ్చి లై డిటెక్టర్ పరీక్ష చేసుకోవచ్చని సవాల్ చేశారు మాజీ మంత్రి కేటీఆర్.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో (%దీ=ా +శీఙ%) హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశానని ఉద్ఘాటించారు. రూ.46 కోట్లు గత కేసీఆర్ ప్రభుత్వంలో ఇవ్వమని తానే ఆదేశాలు ఇచ్చానని గుర్తుచేశారు. ఫార్ములా ఈ-కారు రేసు కేసు నిర్వాహకులకు రూ.46 కోట్లు చేరాయని తెలిపారు. రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని స్పష్టం చేశారు. ప్రతి రూపాయికి లెక్క ఉంటే... అవినీతి ఎక్కడ..? , అవినీతి నిరోధకం ఎక్కడ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జ్ షీట్లు వేసినా ఏమీ చేయలేరని చెప్పుకొచ్చారు. తాము మాత్రం కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు, హామీలపై పోరాడతామని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి, తాను ఇద్దరం లై డిటెక్టర్ పరీక్ష ఎదుర్కొందామని ఛాలెంజ్ చేశారు మాజీ మంత్రి కేటీఆర్.

మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం౦%) హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని విశ్వసించి నిరుద్యోగులు బీఆర్ఎస్‌ను ఓడించారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే తలరాతలు మారతాయన్న రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నేతల మాటలను నిరుద్యోగులు నమ్మారని పేర్కొన్నారు. కాంగ్రెస్ చెప్పిన రెండు లక్షల ఉద్యోగాలు శతాబ్దపు అతిపెద్ద మోసమని విమర్శించారు. గ్రూప్ వన్ పేపర్ లీక్ అయిందని సమాచారం వచ్చిన వెంటనే మాజీ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకుని పరీక్ష రద్దు చేశారని గుర్తుచేశారు. అవకతవకలు జరిగాయని యువత మొత్తుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఏపీపీఎస్సీలో అమ్ముకున్నట్లే ఇప్పుడు కూడా పోస్టులు అమ్ముకున్నట్లు ఉందని.. అందరినీ కలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. అభ్యర్థులకు అన్యాయం చేయొద్దని, రాజకీయ కోణంలో చూడవద్దని కోరుతున్నామని పేర్కొన్నారు. రీవ్యాల్యుయేషన్‌తో ఫలితం లేదని... గ్రూప్ వన్ పరీక్షను (%+తీశీబజూ ాఅవ జుఝఎ%) మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తప్పు ఎక్కడ జరిగిందో నిజం నిగ్గు తేలాలని అన్నారు. జ్యుడీషియల్ కమిషన్ వేసి విచారణ చేయాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందా... ఎవరి ప్రమేయం ఉందో తేలాలని పేర్కొన్నారు. దోషులు ఎవరో తేలాల్సిందేనని పట్టుబట్టారు మాజీ మంత్రి కేటీఆర్.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కవిత సంచలన కామెంట్స్..

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వస్తామని.. సామాజిక తెలంగాణ సాధించేవరకు జాగృతి కృషి చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు రైట్ అందర్నీ కులుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె.ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు కవిత. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును మెగా కృష్ణా రెడ్డికి దోచి పెడుతున్నారంటూ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. కుంభకోణంలో భాగంగానే ప్రాజెక్టు అంచనాలు పెంచారని ఆరోపించారు.

# బాలాపూర్ గణేషుడికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం..!

ఈసారి లడ్డూని కర్మాన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ దక్కించుకున్నారు. గతేడాది కంటే బాలాపూర్ లడ్డూ దాదాపు రూ.5 లక్షలు అధికంగా పలకడం గమనార్హం. ఇక లడ్డూ వేలం పాట ముగిసిన అనంతరం దశరథ్ గౌడ్ బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీకి తన వేలంపాట డబ్బును అందజేశారు. ఇదే సమయంలో బాలాపూర్ గణపయ్యకు కానుకల రూపంలో హుండీ ద్వారా వచ్చిన ఆదాయం కూడా మునుపటితో పోలిస్తే విపరీతంగా పెరిగింది. ఉత్సవ కమిటీ చైర్మన్ కళ్లెం నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఈ సంవత్సరం బాలాపూర్ గణేశుడి హుండీకి మొత్తం రూ.23,13,760 ఆదాయం వచ్చింది. గతేడాది ఈ మొత్తం రూ.18 లక్షలుగా ఉండగా.. ఈసారి దాదాపు రూ.5 లక్షలు పెరిగింది. భక్తులు హుండీలో భారీగా విరాళాలు సమర్పించడంతో ఉత్సవ కమిటీ సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ ఆదాయం గణేష్ సేవల కోసమే వినియోగిస్తామని వారు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు.





సందేశం టైమ్స్ న్యూస్ నారాయణఖేడ్ ప్రాతినిది సెప్టెంబర్ 9: జాతీయ రహదారి 161 హైవే పైన అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలోముగ్గురికి గాయాలు అయినట్టు పోలీసులు తెలిపారు పిట్లం కి చెందిన సాయి, కోటగికి కి చెందిన స్నేహిత్. హైదరాబాద్ కు వెళుతుండగా ఆగి ఉన్న బస్సును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ తో పాటు సాయి స్నేహిత్ లు గాయపడగా అల్లాదుర్గం స్టేషన్ పోలీసులు 108 సిబ్బంది అంబులెన్స్ ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# హైదరాబాద్‌లో 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్-2025 ప్రారంభం



హైదరాబాద్, సెప్టెంబర్ 9 : 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్–2025 మంగళవారం హైదరాబాద్‌లోని ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ జైళ్ళు మరియు శిక్షణా సేవల విభాగం, కేంద్ర హోంశాఖకు చెందిన బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై మొదటిసారిగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఎక్స్‌పో, జైలు ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి, డ్యూటీ మీట్‌ను అధికారికంగా ప్రారంభించారు.తరువాత గవర్నర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సవరణాత్మక సంస్కరణలు ప్రశంసనీయమని అన్నారు. 2024 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచి ప్రవర్తన కనబరిచిన 231 మంది ఖైదీలను ముందుగానే విడుదల చేయడం ఒక విశిష్టమైన నిర్ణయమని పేర్కొన్నారు. ఇది కేవలం శిక్ష మన్నించడమే కాకుండా, కొత్త జీవితం వైపు వారిని దారితీసే ఆశాకిరణమని ఆయన అభివర్ణించారు.అలాగే, ఖైదీల పునరావాసం కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను గవర్నర్ వివరించారు. ఇంధన స్టేషన్లలో ఉద్యోగాలు కల్పించడం, మహిళలకు కుట్టుమిషన్లు ఇవ్వడం వంటి కార్యక్రమాలు వారిని సమాజంలో తిరిగి స్థిరపడేలా చేస్తున్నాయని అన్నారు. “క్షమాభిక్షతో పాటు పునరావాసం కలిపిన ఈ విధానం నిజమైన సంస్కరణకు ప్రతీక” అని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు.ఈ ఏడాది మీట్‌లో 21 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల నుండి 1222 మందికి పైగా అధికారులు, సిబ్బంది పాల్గొనడం విశేషం. మొత్తం 36 విభాగాల్లో ప్రొఫెషనల్, క్రీడా, సాంస్కృతిక పోటీలు జరుగుతున్నాయి. టెక్నాలజీ ఎక్స్‌పోలో ఆధునిక జైలు సాంకేతిక పరిజ్ఞానాలు ప్రదర్శించగా, ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావు (ఐఏఎస్), స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హోం) రవి గుప్తా (ఐపీఎస్), రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ (ఐపీఎస్), ఇంటెలిజెన్స్ డీజీ బి. శివధర్ రెడ్డి (ఐపీఎస్), బిపిఆర్అండ్‌డీ అదనపు డీజీపీ రవి జోసెఫ్ లోక్కు (ఐపీఎస్), ఆర్బీవీఆర్ఆర్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ (ఐపీఎస్) తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ మీట్ సెప్టెంబర్ 11 వరకు కొనసాగనుందని, ఇది జైలు శాఖ సిబ్బందిలో క్రమశిక్షణ, ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించడానికి వేదిక కానుందని తెలంగాణ రాష్ట్ర ప్రిజన్స్ అండ్ సి.ఎస్. డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా (ఐపీఎస్) తెలిపారు

# నారాయణఖేడ్ మున్సిపాలిటీకి త్రాగునీరు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 9సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ మున్సిపాలిటీలో దాదాపు 40 వేలమంది జనాభా నివసిస్తున్న తరుణంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు ఇవ్వకుండా ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని మున్సిపాలిటీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బోరంచ మరియు పెద్దారెడ్డిపేట్ పంపు హౌస్ లో నుండి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి రోజుకు దాదాపు 15 లక్షల లీటర్ల త్రాగునీటిని అందించే వారిని. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని పెద్దారెడ్డిపేట్ నుండి అడిషనల్ గా పైప్లైన్లు వేపించి మున్సిపాలిటీకి త్రాగునీరు అందించారు.కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దారెడ్డిపేట్ పంప్ హౌస్ నుండి త్రాగునీరు రావడం నిలిపివేశారు.వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు రావడంలేదని దీనికి కారణం ఈ అసమర్ధత ప్రభుత్వం ఈ నాయకుడు అని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ఉచితంగా కొత్త నల్ల కలెక్షన్లు ఏర్పాటు చేసి వారికి రోజు త్రాగునీరు అందించే వారిని కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త నల్ల కలెక్షన్ ఇవ్వడానికి సుమారు 5000ల రూపాయల టాక్స్ వసూలు చేస్తున్నారని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఈ పాలకులు నిద్రలేచి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీరు తక్షణమే స్పందించి మున్సిపాలిటీ ప్రజలకు త్రాగునీరు అందించకపోతే మున్సిపల్ ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి నాయకత్వంలో భారీ పోరాటానికి దిగుతుందని నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, సతీష్ దేశ్ముఖ్ పిలుపునిచ్చారు.

# తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 9సెప్టెంబర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ఇంఛార్జి అధ్యక్షత వహించిన మహేష్ కూమార్ సమక్షంలో తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ పాల్గొన్న పాఠశాల తెలుగు భాష బోధిస్తున్న తెలుగు ఉపాధ్యాయులకు, మరియు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని డివిజన్ స్థాయిలో బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీ రవికుమార్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా,మండల ప్రాథమిక పాఠశాలలో అశోక్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.అనంతరం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ మాట్లాడుతూ..కాళోజీ నారాయణరావు జయంతిని తెలంగాణ భాష దినోత్సవం జరుపుకుంటారు అని పేర్కొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించండి



అమరావతి,:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 వేల మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి పథకంలో పనిచేస్తుంటే కేవలం 3 వేల మంది సిబ్బంది మాత్రమే ఎఫ్‌టీఈ(ఫిక్స్ టెన్యూర్ ఎంప్లాయీస్)గా ఉన్నారని, మిగిలిన వారిని కూడా ఎఫ్‌టీఈలను చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల ప్రతినిధులు ఉపముఖ్యమంత్రి ఓఎస్‌డీ వెంకటకృష్ణకు విజ్ఞప్తి చేశారు. 'నిర్వేదంలో ఉపాధి సిబ్బంది' శీర్షికన ఇటీవల ల వచ్చిన కథనంపై గ్రామీణాభివృద్ధిశాఖ స్పందించింది. ఒక్కో రోజు ఒక్కో కేడర్ ఉపాధి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎస్ఆర్‌డీఎస్ మెంబర్ సెక్రటరీ మద్దిలేటి ఆధ్వర్యంలో తాడేపల్లిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ సమావేశం ఏర్పాటు చేయగా, అన్ని జిల్లాల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్స్ ప్రతినిధులు తరలివచ్చారు. ముఖ్య అతిథిగా వెంకటకృష్ణ పాల్గొన్నారు. సిబ్బంది సమస్యలను సానుకూలంగా విన్న అధికారులు ఇందులో ప్రభుత్వం పరిష్కరించగలిగినవన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# గిరిజనులకూ పెద్ద గ్యాస్ సిలిండర్లపై జీవో



అమరావతి,:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): రాష్ట్రంలోని మారుమూల కొండ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు కూడా ఇకపై పెద్ద సిలిండర్లు అందనున్నాయి. 'దీపం-2' పథకం కింద ప్రస్తుతం అందజేస్తున్న 5 కిలోల ఎల్పీజీ గిరిజన ప్యాకేజీ సిలిండర్లను 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్లుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించి సెక్యూరిటీ డిపాజిట్, డాక్యుమెంటేషన్ చార్జీల కోసం రూ. 5.54 కోట్ల బడ్జెట్‌ను కూడా కేటాయించింది. దీంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల పరిధిలో 23,912 మంది అర్హులైన గిరిజనులకు లబ్ధి చేకూరనుంది.

# రాష్ట్రంలో లక్ష ఇళ్లకు సౌర విద్యుత్తు



విశాఖపట్నం:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో రాబోయే రెండేళ్లలో లక్ష ఇళ్లకు రూఫ్ టాప్ సోలార్(సౌర విద్యుత్తు) అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు టాటా పవర్ సీఎండీ ప్రవీర్ సిన్హా తెలిపారు. విశాఖలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలో 14 లక్షల మందికిపైగా దరఖాస్తు చేశారని, కానీ వారిలో 45 వేల మందే ఇన్‌స్టాల్ చేసుకున్నారని తెలిపారు. 'టాటా పవర్ రూఫ్ టాప్ సోలార్' తీసుకుంటే 25 ఏళ్ల పాటు సేవలు అందిస్తుందన్నారు. మధ్య తరగతి కుటుంబాల వారు కేవలం రూ.999తోనే దీనిని అమర్చుకునే సౌలభ్యం ఉందన్నారు. కేవలం 6 శాతం వడ్డీకే అన్ని ప్రధాన బ్యాంకులు రుణ సదుపాయం కల్పిస్తాయని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, మొదటి ఐదేళ్లలో రుణం పూర్తిగా తీరిపోతుందని, మిగిలిన 20 ఏళ్లు ఉచితంగా విద్యుత్‌ను ఉపయోగించుకోవచ్చని వివరించారు. 20 రకాల మోడళ్లు అందుబాటులో ఉంచామన్నారు. ఈ సమావేశంలో టాటా రెన్యువబుల్స్ ప్రెసిడెంట్ సంజయ్ బంగా, రూఫ్ టాప్ చీఫ్ శివరామ్ పాల్గొన్నారు.

# రైతుల్ని పొక్లెయిన్లతో తోసేసి.. పొలం నుండి గెంటేసి..



తుళ్లూరు:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): తమ భూములను రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్‌లో ఇవ్వలేదని మొత్తుకుంటున్నా వినిపించుకోకుండా తమపై అధికారులు దౌర్జన్యం చేశారని రైతులు వాపోయారు. రాజధాని అమరావతి పరిధిలోని మందడం గ్రామానికి చెందిన పసుపులేటి జమలయ్యకు సర్వే నంబర్ 225/1లో 0.40 సెంట్లు వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని జమలయ్య ల్యాండ్ పూలింగ్‌లో ఇచ్చేందుకు అంగీకరించలేదు. మరోరైతు కలపాల శరత్ కుమార్‌కు 0.30 సెంట్లు ఉండగా ఆయన కూడా భూమి ఇవ్వలేదు. అయితే వీరిద్దరి భూమికి ఆనుకొని ఉన్న పొలాన్ని హోటల్ నిర్మాణం కోసం జీవి ఎస్టేట్స్ అండ్ హోటల్స్ కోసం కొంతమంది వ్యక్తులకు సీఆర్‌డీఏ అధికారులు కేటాయించారు. మూడ్రోజుల క్రితం తమ భూముల్లోని ఫెన్సింగ్‌ను జీవి ఎస్టేట్స్ అండ్ హోటల్స్ నిర్వాహకులు దౌర్జన్యంగా తొలగించారని రైతులు జమలయ్య, శరత్ కుమార్ కన్నీటి పర్యంతమయ్యారు. తమ భూములను ఆక్రమించుకోవద్దని, నిర్మాణాలు చేయవద్దని అడ్డుకోబోయిన తనను పొక్లెయిన్లతో తోసేసి పొలంలోంచి గెంటేశారని వాపోయాడు. ల్యాండ్ పూలింగ్‌లో భూములివ్వని కొంతమంది రైతులు కోర్టులను ఆశ్రయించారని చెబుతున్నా పట్టించుకోకుండా గ్రామానికి చెందిన కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమాలకు తెగబడుతున్నారని జమలయ్య, శరత్ కుమార్ మండిపడ్డారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# 16 అడుగుల కింగ్ కోబ్రా



సీతంపేట రూరల్,సెప్టెంబర్ 9 (హేలాపురి న్యూస్):పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో 16 అడుగుల భారీ కింగ్‌కోబ్రా కలకలం రేపింది. ఇక్కడి శ్రీకోటదుర్గ వనసర్సరీ ఫాంలో ఇది కనిపించడంతో ఫాం యజమాని భుజంగరావు శ్రీకాకుళంలోని స్నేక్‌క్యాచర్, అటవీశాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్నేక్‌క్యాచర్ షేక్ అబ్దుల్‌ఖాన్, సహాయకుడు అశోక్‌కుమార్ అక్కడికి వచ్చి కింగ్‌కోబ్రాను చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం దాన్ని సీతంపేట ఏజెన్సీలోని రిజర్వ్ ఫారెస్ట్‌లో విడిచిపెట్టారు. సీతంపేట ఏజెన్సీలో ఇంత పెద్ద కింగ్‌కోబ్రాను చూడటం ఇదే మొదటిసారని కొత్తూరు ఫారెస్ట్ బీట్ అధికారి దాలినాయుడు తెలిపారు. చాలా విషపూరితమని, కాటువేస్తే నిమిషాల్లోనే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు.

# పూర్తి వైకల్యం.. పింఛను దూరం..



పెదకాకాని :సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): మండల పరిధిలోని తక్కెళ్లపాడులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థి పుట్టుకతోనే రెండు చేతులూ, కాళ్లు పూర్తి వైకల్యంతో జన్మించడంతో తల్లిదండ్రులు బాపట్ల ప్రభుత్వాసుపత్రిలో వదిలేసి వెళ్లారు. దీంతో ఆ బాలుణ్ణి గోరంట్లకు చెందిన కార్మెల్ సేవా సదన్ స్వచ్ఛంద సేవా సంస్థ దత్తత తీసుకొని బాగోగులు చూస్తూ చదివిస్తోంది. అయితే బాలునికి మాత్రం ప్రభుత్వం అందించే సామాజిక పింఛను రావడం లేదు. బాబుకు ఏడు రోజులు వయసు నుండి అన్నీ తామూ చూసుకుంటున్నామని, ప్రభుత్వ పథకాలు ఏమైనా వర్తిస్తే అతని ఉన్నత చదువులకు ఉపయోగపడతాయని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. బాలుని ఉన్నత భవిష్యత్‌కు అధికారులు సహకరించాలని, పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు.

# పీఆర్సీ ప్రకటించాలి



రాజాం రూరల్:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్):రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రామ్మూర్తినాయుడు డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రాంగణం లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది న్నర కావస్తున్నా మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేసే అంశంపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం దారుణ మన్నారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల మాదిరిగా ఉద్యోగ విరమణ వయస్సును అవుట్‌సోర్సింగ్ కార్మికుల కు కూడా 62 ఏళ్లకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తకోటపాడులో ప్రబలిన డయేరియా

రంగంపేట,:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం కొత్త కోటపాడులో నాలుగు డయేరియా కేసులు నమోదు కావడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సోమవారం డయేరియా కేసులు నమోదు కావడంతో విషయాన్ని డీఎంఅండ్‌హెచ్‌వోకి తెలియజేయడంతో వెంటనే డిప్యూటీ డీఎంహెచ్‌వో, జిల్లా సర్వేలెన్స్ అధికారి, ఎపిడెమియాలజిస్ట్, జిల్లా బృందం, ఫుడ్ ఇన్స్పెక్టర్ కొత్తకోటపాడు వచ్చి నమోదైన డయేరియా కేసులను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. రంగంపేట పీహెచ్‌సీ, ప్రత్యేక డాక్టర్ల బృందంతో మెడికల్ క్యాంప్ నిర్వహించి బాధితులకు చికిత్స అందించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పర్యవేక్షక సిబ్బంది ఇళ్ల దగ్గరకు వెళ్లి కేసులపై విచారణ జరిపారు. అలాగే నీటి, మల నమూనాలను సేకరించి పరిశీలన కొనసాగుతుంది. పరిస్థితి నియంత్రణలో ఉందని డీఎం అండ్ హెచ్‌వో కె.వెంకటేశ్వరరావు తెలిపారు. వినాయక చవితి ప్రసాదం పులిహోర తినడంతో అది ఫుడ్‌పాయిజనింగ్ కారణంగానే డయేరియా వచ్చి ఉండవచ్చని వైద్యాధికారులు తెలిపారు. ఇదే నిజమైతే డయేరియా కేసులు ఇంకా పెరిగొచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. అలాగే కొత్తకోటపాడు, పాత కోటపాడు గ్రామస్తులు కొత్త నాయకంపల్లిలో ఉన్న నూతినీటిని తాగుతారని తెలపడంతో ఆ నీటి నమూనాలను కూడా సేకరించారని తెలిపారు. గ్రామంలో కేసులు నమోదైన ఇళ్ల దగ్గర పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ప్రజలకు డయేరియాపై ఆరోగ్య విద్యా కార్యక్రమం నిర్వహించారు. నాయకంపల్లిలో ఉన్న నుయ్యి కూడా అపరిశుభ్రంగా ఉందని కొందరు గ్రామస్తులు చెప్తున్నారు.

# అనాధ శవం కు అంత్యక్రియలు చేసిన -ఏ ఎస్ఐ



:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్):పుంగనూరు అనాధ శవం కు అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్న ఏఎస్ఐ. ఈ ఘటన పుంగనూరు మున్సిపాలిటీలోజరిగింది. ఓ అనాధ వృద్ధ మహిళ చిత్తు కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగించేది. అనారోగ్యంతో బస్టాండ్ సమీపంలో సంత గేటు వద్ద మృతి చెందినది. విషయం పోలీసులకు తెలియడంతో ఏఎస్ఐ అశ్వర్థ నారాయణ సొంత ఖర్చులతో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నాడు.

# మూగబాలికపై అత్యాచారం



సీతమ్మధార (విశాఖపట్నం) :సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): విశాఖలో దారుణం చోటుచేసుకుంది. సీతమ్మధారకు చెందిన 11 సంవత్సరాల మూగ బాలికపై ఇద్దరు బాలురు అత్యాచారానికి ఒడిగట్టారు.జరిగిన ఈ సంఘటన సోమవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం%ొ% సీతమ్మధారలోని కొండిపాంతంలో బిలాల్ కాలనీ ఉంది. ఆ కాలనీకి చెందిన మూగ బాలిక బయట తిరుగుతుండగా 16 ఏళ్ల ఇద్దరు బాలురు ఆమెను మాయమాటలతో నిర్మానుష్యంగా ఉండే కొండపైకి తీసుకెళ్లి అత్యాచారం చేశారు. బాలిక ఏడుస్తూ వచ్చి జరిగిన ఘటనను తల్లిదండ్రులకు వివరించింది. దీంతో, బాలిక తల్లిదండ్రులు 112 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేశారు. ద్వారక పోలీసులు ఇద్దరు మైనరు నిందితులను అరెస్టు చేసి కోర్టు ఆదేశాలతో రిమాండ్‌కు తరలించారు. నిందితులపై 140/2025, యుఎస్ 70 (2), బిఎన్ఎస్ సెక్షన్లు 5 (జి), 5 (ఎం) ఆర్‌డబ్ల్యు-6, పోక్సో చట్టం-2012 కింద కేసులు నమోదు చేశామని పోలీసు కమిషనర్ తెలిపారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు అరెస్టు



పలాస:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్):గంజాయి రవాణా చేస్తు న్న ముగ్గురు అంతర్ రాష్ట్ర ముఠాను కాశీబు గ్గ పోలీసులు రాత్రి పలాస రైల్వే స్టేషన్ వద్ద పట్టుకున్నారు. రెండు వేర్వేరు కేసులకు సంబంధించి మొత్తం రూ.1.20 లక్షల విలువైన ఎనిమిది కిలోల గంజాయి స్వాధీ నం చేసుకున్నారు. వీరిని పలాస కోర్టులో హాజరుపరిచినట్టు కాశీబు గ్గ డీఎస్పీ వి.వెంకట అప్పారావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన వి లేకరులతో మాట్లాడారు. ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి పట్టణానికి చెందిన సుస్థీర్ మాలి, రాయఘడ జిల్లా చంపాపూర్ గ్రామానికి చెందిన కిశోర్ చంద్రఖర్జీ, కేరళ రాష్ట్రానికి చెందిన ఫైజల్.. గతంలో వీరు ముగ్గురు కేరళలోని ఓ హొటల్‌లో పని చేస్తూ పరిచయం అయ్యారు. కిశోర్ చంద్రఖర్జీ గంజాయి పండిస్తూ వివిధ మా ర్గాల ద్వారా బ్రోకర్లకు చేరదీస్తుంటారు. ఈ క్రమంలో ఫైజల్‌కు గంజాయిని ఇ వ్వాలని సుస్థీర్‌మాలికి చెప్పారు. నెల్లూరు రైల్వేస్టేషన్ వద్ద ఆయన ఉంటాడని చెప్పడంతో రెండు కిలోల గంజాయిని ప్యాకెట్‌గా చేసుకొని సుస్థీర్‌మాలి పలాస రైల్వే స్టేషన్‌కు చేరుకోగా, సిబ్బందితో తనిఖీలు చేస్తున్న కాశీబుగ్గ ఎస్ఐ నర్సిం హమూర్తికి పట్టుబడ్డాడు. ఆయన నుంచి సెల్‌ఫోన్, రూ.2,850 స్వాధీనం చేసుకు న్నారు. అలాగే నెల్లూరు జిల్లా బుజబూజ గ్రామానికి చెందిన సయ్యద్ సుల్తాన్, బిడిపూడి అరుణ్‌కుమార్ ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి పట్టణానికి చెందిన షేక్ గఫూర్ వద్ద ఆరు కిలోల గంజాయి కొనుగోలు చేసుకొని తమిళనాడు రాష్ట్రం రా మాపురం గ్రామానికి చెందిన విషిత్రాదేవికి గంజాయి ఇచ్చేందుకు పలాస రైల్వే స్టేషన్‌కు ఆదివారం రాత్రి చేరుకున్నారు. ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న కాశీబుగ్గ ఎస్ఐ నర్సింహమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది వారిని తనిఖీ చేస్తూ గం జాయిని గుర్తించారు. దీంతో వారిని అరెస్టు చేసి, సెల్‌ఫోన్, రూ.1020 స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచారు. వీరు కూడా తమిళనాడులోని ఓ హొటల్‌లో పనిచేస్తూ పరిచయం అయ్యారు. సీఐ పి.సూర్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

# వివాహిత ఆత్మహత్య కేసులో నలుగురి అరెస్టు



ఆమదాలవలస, :సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): చిట్టివలస గ్రామానికి చెందిన నవిరి పూ ర్ణ అనే వివాహిత ఆత్మహత్య కేసులో నలు గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చిట్టివలసకు చెంది న నవిరి సింహాచలం, పద్మ దంపతుల కుమార్తె పూర్ణను పట్టణంలోని ఐజే నా యుడు కాలనీకి చెందిన మధుసూదనరావుతో ఈ ఏడాది ఏప్రిల్‌లో వివాహం జరిగిందన్నారు. వివాహ సమయంలో అల్లుడికి కట్న కానుకలు ఇచ్చినప్పటికీ, అదనపు కట్నం కావాలని భర్త, అత్తమామలు వేధించడంతో కన్నవారింటికి చేరు కున్న పూర్ణ మనస్తాపానికి గురై పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంద న్నారు. దీనికి కారణమైన భర్త మధుసూదనరావు మామ లక్ష్మణ, అత్త సరస్వతి, మరిది ఈశ్వరరావుపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. వారిని స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి రిమాండ్ విధించినట్లు డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ బాలరాజు పాల్గొన్నారు.

# డెంగీ నివారణపై అవగాహన కల్పించాలి



ఆలూరు, :సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): ప్రజలకు డెంగీ, మలేరియా నివారణపై అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా నివారణ అధికారి నూకరాజు సూచించారు. ఆలూరు మండలం మొలగవెల్లి పీహెచ్‌సీని తనిఖీ చేశారు. వాతావరణ మార్పులు, వర్షాల కారణంగా దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ, జ్వరాలు అధికమవుతున్నా యని, రోగులను పరీక్షించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, లక్షణాలు కనిపిస్తే వెంటనే జిల్లా కేంద్రానికి రిపోర్టు ఇవ్వాలన్నారు. ప్రజలు కాచి వడబోసిన నీటిని తాగాలని, దోమలు వ్యాప్తి చెందకుండా దోమ తెరలను వాడాలన్నారు. వైద్యులు మల్లేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ పురుషోత్తం, హెడ్ నర్స్ రాధ, స్టాఫ్ నర్స్ రమాదేవి, ఏఎన్ఎంలు నాగవేణి, చంద్రకళ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట పరిశీలన



కొత్తచెరువు ::సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): మండల పరిధిలోని పోతుల కుంట గ్రామ సమీపంలోనే పొలాల్లో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను కలెక్టర్ టీఎస్ చేతన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూరియా ఎంత మోతాదులో వాడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. వరి పంట కంటే తక్కువ నీటితో ఎక్కువ లాభాలు వచ్చే పంటలను సాగు చేయాలని వారికి ఆయన సూచించారు. అలాగే గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రైతు సేవా కేంద్రంలో యూరియా స్టాక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలాంజినేయులు వ్యవసాయ అధికారి సతీష్ బాబు, మాజీ సర్పంచి రమేష్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వాచ్‌మన్ హత్య కేసులో ఇద్దరి అరెస్టు




రాజాం రూరల్,:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): గతనెల 14న రాత్రి లారీ డ్రైవర్ల దాడిలో గాయపడి మృతిచెందిన ముత్యాలనాయుడు హత్య కేసులో ఇద్దరిని అదుపులోకి తీసుకుని, వారిని రాజాం కోర్టులో హాజరుపరిచామని రూరల్ సీఐ ఉపేంద్రరావు తెలిపారు. రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్ల డించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రాజాం మున్సిపాలిటీ పరిధి లోని పొనుగుటివలసకు చెందిన ముత్యాలనాయుడు డోలపేట సమీపంలోని శ్రీలక్ష్మీ నారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్లులో నైట్‌వాచ్‌మన్‌గా పనిచేస్తున్నారు. గత నెల 14న రాత్రి విశాఖ జిల్లా ఆనందపురం మండలం శిర్లపాలేం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్లు బూర్లె నాగరాజు, కోరాడ చిన్నప్పడు రైస్‌మిల్లు ప్రాంగణం లో మద్యం తాగేందుకు ప్రయత్నించే సమయంలో ముత్యాలనాయుడు విభేదిం చారు. దీంతో వారిద్దరూ ముత్యాలనాయుడిని తీవ్రంగా కొట్టి మంచంపై పడవేసి వెళ్లిపోయారు. ఈ దాడిలో గాయపడిన ఆయన ఆరోగ్యం క్రమంగా క్షీణించి ఈనెల 6న మృతిచెందారు. అందిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ఆ ఇద్దరు డ్రైవర్లను పోలీసులు అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు.

# భర్త హత్యకేసులో భార్య, ప్రియుడు అరెస్టు



ఆస్పరి, :సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): ప్రియుడి మోజులో పడి భర్తను హత్య చేసిన కేసులో భార్య, ప్రియుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. వివరాలు.. మండలంలోని తొగల్‌గల్ గ్రామానికి చెందిన గొల్ల అహోబిలం, గొల్ల గంగావతి భార్యాభర్తలు. వీరికి ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. ఒక కొడుకు, కుమార్తె ఉంది. జీవనోపాధి కోసం కర్ణాటకలోని యాదగిరి జిల్లా రత్నడిగి గ్రామానికి వలసవెళ్లారు. అక్కడ చెన్నబసవ అనే వ్యక్తితో గొల్ల గంగావతికి తొమ్మిది నెలల క్రితం పరిచయం ఏర్పడింది. వారిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం కొనసాగింది. గంగావతి భర్తను కడతేర్చేందుకు సిద్ధమైంది. ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్తనే కడతేర్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఈనెల 3వ తేదీన దొడగొండ-తొగల్‌గల్ గ్రామాల మధ్య ప్రియుడితో కలిసి హత్య చేయించినట్లు విచారణలో తేలింది. అహోబిలం హత్య కేసులో నిందితులైన భార్య గంగావతి, ప్రియుడు చెన్నబసవను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# అర్ధరాత్రి హల్‌చల్...



రాజమహేంద్రవరం,:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): జనాన్ని ర క్షించే పోలీసులకు రక్షణ లేకుండా పోయింది. అందుకు నిదర్శనం ఈ సంఘటనే. మత్తులో యువకులు పోలీసులపై దాడి చేశారు. అసలేం జరిగిందంటే.. తూర్పుగోదావరి జిల్లా రాజ మహేంద్రవరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ యు.నాగ రాజు, హోంగార్డు కేకేకేఎస్వీ ప్రసాద్ (కాళి) రాత్రి నైట్‌బీట్ పహారాలో ఉన్నారు. రాత్రి 12గంటల సమయంలో కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని సోనోవిజన్ సందులోకి వెళ్లగా.. అక్కడ ఓ చోట ముగ్గురు యువకులు పూటుగా తాగిన మత్తులో కనిపించారు. వాళ్లలో ఒక యువకుడు బీర్ తాగుతున్నాడు. దీంతో ఎవరు మీరు? ఇక్కడ ఈ టైంలో ఉ ండకూడదు? తా గేసి ఉన్నారు కదా? ఇళ్లకు వెళ్లిపోండి.. అని పో లీసులు అన్నారు. దీంతో ఆ యువకులు పోలీ సులపై తిరగబడ్డారు. సుమారు 20 నిమిషాల పాటు కేకలు వేస్తూ, చేతులు విసు రుతూ గలాటా సృష్టించారు. కాని స్టేబుల్ లాఠీని లాక్కున్ని కొట్టా రు. యువకుల్లో ఒకడు తాను తాగే బీర్ బాటిల్‌తో తలపై కొట్టుకున్నాడు. చివరికి వాళ్ల ను అతికష్టంపై స్టేషన్‌కు తీ సుకెళ్లారు. వాళ్లను పాత తుంగపాడుకు చెందిన కట్టుంగ హరీశ్, రాజవోలుకు చెందిన కర్రి దుర్గా సూర్య ప్రసన్న, ధవళేశ్వరం ఐవోసీఎల్ కాలనీకి చెందిన ములపర్తి వినోద్‌గా గుర్తించి కేసు నమోదు చేశారు. హరీశ్‌పై రాజా నగరం పోలీస్ స్టేషన్లో రౌడీ షీటు ఉంది. హత్య, హత్యాయత్నం నేరాల్లో నిందితుడిగా ఉన్నాడు. అయితే వారు గంజాయి పూటుగా తాగిన మ త్తులో పోలీసులపై దాడికి దిగారని తెలుస్తోంది.


# ఖరీదైన కల్చరల్ సెంటర్‌లో పేకాట దందా



**- తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చి వాలిపోతున్న సంపన్నులు, నేతలు**
**- గెస్టుల పేరుతో వచ్చి రూ.లక్షల్లో జూదం**
**- మహిళలకు దక్కని మర్యాద**
**- ఇబ్బందుల్లో కాలనీవాసులు**

హైదరాబాద్‌సిటీ:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): నగరంలో అదో ఖరీదైన ప్రాంతం. సంపన్నులు, సెలబ్రిటీలు, నేతలు ఎక్కువగా అక్కడే నివసిస్తుంటారు. వారంతా కలిసి ఓ కల్చరల్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. తొలుత కాలనీకి చెందిన వారినే సభ్యులుగా ఏర్పాటు చేసినా.. తర్వాతి కాలంలో బయట వాళ్లకు కూడా సభ్యత్వాన్ని ఇవ్వటం మొదలైంది. నెలకు రూ.లక్ష చొప్పున పదకొండు నెలలు కట్టాలన్న షరతు విధించారు. అయినా పెద్ద ఎత్తున సభ్యత్వాన్ని తీసుకుంటున్నారు.ఆ కల్చరల్ సెంటర్ ప్రస్తుతం పేకాట ఆడే వారి కోసమే అన్నట్లుగా మారిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీకి చెందిన ఇద్దరు నేతల కనుసన్నల్లో ఈ పేకాట వ్యవహారం సాగుతున్నట్లుగా తెలుస్తోంది. కొన్ని సందర్భాల్లో రూ.5 లక్షలు పెట్టి ఆడేస్తున్నట్లుగా తెలుస్తోంది. కల్చరల్ సెంటర్ మొదలైనప్పుడు అంతా పద్ధతిగా సాగినప్పటికీ.. పేకాట వ్యవహారాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయిన తర్వాత పరిస్థితులు దారుణంగా మారాయన్న విమర్శలు ఉన్నాయి. అక్కడికి వచ్చేందుకు కుటుంబాలు.. మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లుగా తెలుస్తోంది.ఆధునిక హంగులతో కల్చరల్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. కాలనీవాసులంతా కుటుంబ సభ్యులతో కలిసి వారాంతాల్లో ఇతర ఈవెంట్స్ సమయంలో అక్కడికి వెళ్తుంటారు. అలాంటి అందమైన, ఆహ్లాదకరమైన కల్చరల్ సెంటర్‌ను భ్రష్టు పట్టించారన్న విమర్శలు వస్తున్నాయి. పేకాట శిబిరాలను నిర్వహిస్తూ.. బెట్టింగ్ దందాను కొనసాగిస్తూ నిర్వాహకులు రూ.కోట్లు గడిస్తున్నట్లు తెలుస్తోంది. గెస్టుల పేరుతో పదుల సంఖ్యలో వచ్చి అక్కడ తిష్టవేస్తున్న పెద్దలు, పేకాటరాయళ్లు.. కల్చరల్ సెంటర్‌ను పేకాటకు అడ్డాగా మార్చడంపై కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్తు రంగ కమిటీల పునర్వ్యవస్థీకరణ



హైదరాబాద్,:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): విద్యుత్తు రంగంలో వ్యూహాత్మక ప్రణాళిక, సమన్వయం కోసం అపెక్స్ కమిటీ(తెలంగాణ పవర్ ప్లానింగ్ కో-ఆర్డినేషన్ కమిటీ-టీజీపీపీసీసీ)తో పాటు పవర్ ట్రేడింగ్ కమిటీ, బ్యాలెన్సింగ్ అండ్ సెటిల్‌మెంట్ కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ జీవో నెం.33ను జారీ చేశారు. ఇదివరకు అపెక్స్ కమిటీలో ముగ్గురు మాత్రమే(ట్రాన్స్‌కో, ఉత్తర, దక్షిణ డిస్కంల సీఎండీలు) ఉండేవారు. తాజాగా ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శికి కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇక ముందు ఏ విద్యుత్ కొనుగోలు ఒప్పందం జరిగినా... ఆ ఒప్పందంపై ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి విధాన నిర్ణయం తీసుకోనున్నారు. ఇక పవర్ ట్రేడింగ్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా ట్రాన్స్‌కో డైరెక్టర్(ఫైనాన్స్) ఉండనున్నారు. బ్యాలెన్సింగ్ సెటిల్‌మెంట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా ట్రాన్స్‌కో డైరెక్టర్(కమర్షియల్) వ్యవహరిస్తారు.దేవాదాయ శాఖ కమిషనర్‌గా శైలజా రామయ్యర్‌కు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు శైలజా రామయ్యర్ కమిషనర్ బాధ్యతలు నిర్వహించనున్నారు. కాగా ఆమె ఇప్పటికే దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

# రాష్ట్రంలోని బ్యాంకుల్లో డిపాజిట్లు 8.64 లక్షల కోట్లు



హైదరాబాద్:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి మూడు నెలల్లో (ఏప్రిల్-జూన్) రాష్ట్రంలోని బ్యాంకుల్లో డిపాజిట్లు రూ.23,883 కోట్లు పెరిగి రూ.8,64,312 కోట్లకు చేరాయి. అలాగే అడ్వాన్సులు రూ.12,021 కోట్లు పెరిగి రూ.10,93,382 కోట్లకు చేరుకున్నాయి. ఎస్ఎల్‌బీసీ సమావేశం సందర్భంగా తొలి త్రైమాసికంలో డిపాజిట్లు, రుణాల వివరాలను బ్యాంకర్లు ప్రకటించారు. ఈ త్రైమాసికంలో వివిధ సంక్షేమ పథకాల్లో భాగంగా ప్రజలకు పంపిణీ చేసిన వివరాలను కూడా బ్యాంకర్ల కమిటీ ప్రకటించింది. తొలి మూడు నెలల్లో స్వల్పకాలిక వ్యవసాయ రుణాలుగా రూ.17,577 కోట్లు అందివ్వగా.. మొత్తం లక్ష్యంలో ఇది 32.73 శాతంగా ఉంది. అలాగే వ్యవసాయ, అనుబంధ రంగాలకు పెట్టుబడి రుణాల కింద రూ.23,473 కోట్లు ఇవ్వగా.. మొత్తం లక్ష్యంలో ఇది 30.93 శాతం.ప్రాధాన్యత రంగాల కింద గృహ రుణాలకు రూ.1,407 కోట్లు, ఉన్నత విద్యకు రూ.110 కోట్లు విడుదల చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రూ.68,033 కోట్లు, వ్యాపారస్తులకు ముద్ర రుణాలు రూ.3,303 కోట్లు ఇచ్చారు. వ్యవసాయ మౌలికవసతుల అభివృద్ధికి రూ.5 వేల కోట్లు లక్ష్యంగా నిర్దేశించగా రూ.3,645 కోట్లు మంజూరు చేశారు. సామాజిక భద్రత పథకంలో భాగంగా.. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకంలో 1.97 కోట్ల మందికి జీవిత బీమా కల్పిస్తున్నారు. ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన 95.48 లక్షల మందికి అమల్లో ఉంది. అలాగే 24.21 లక్షల మంది అటల్ పెన్షన్ యోజన కింద రక్షణ పొందుతున్నారు.

# రూ.2 కోట్ల విలువైన రద్దయిన నోట్ల పట్టివేత




హిమాయత్‌నగర్,:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్):: కేంద్ర ప్రభుత్వం 2016లో రద్దు చేసిన రూ.500, రూ.1,000 నోట్లను పెద్దమొత్తంలో మార్పిడి చేస్తున్న ముఠాను హైదరాబాద్ తూర్పుమండలం పోలీసులు అరెస్టు చేశారు. నారాయణగూడలోని కెనరా బ్యాంకు వద్ద ఇద్దరిని, స్థానిక జలమండలి కార్యాలయం వద్ద మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.2 కోట్లు విలువ చేసే రద్దయిన రూ.500, రూ.1,000 నోట్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నట్లు సమాచారం. నిందితులను టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో విచారిస్తున్నట్లు తెలిసింది. ఆ తర్వాత.. తదుపరి దర్యాప్తు నిమిత్తం నారాయణగూడ పోలీసులకు అప్పగిస్తారు.

# శిథిలావస్థలో 'ప్రజాకవి' కాళోజీ ఇల్లు



%హనుమకొండ/హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, :సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్):'పుట్టుక నీది.. చావు నీది.. బ్రతుకంతా దేశానిది' అంటూ తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి.. కాళోజి. ఆయన బతికున్న రోజుల్లో హనుమకొండలో నివసించిన ఇల్లు ఒక సాహిత్య లోగిలిగా వెలుగొందింది. వివక్ష ఎక్కడున్నా వ్యతిరేకించి, అణిచివేత-అన్యాయాలపై ధిక్కార స్వరం వినిపించిన కాళోజీ నారాయణ రావు.. తుది శ్వాస విడిచేవరకు నివసించిన నక్కలగుట్టలోని ఆయన నివాసం క్రమంగా శిథిలావస్థకు చేరుకుంటోంది. కాళోజీ మరణించిన తర్వాత.. ఇంటిలో సగభాగం కూలిపోయి, మరమ్మతులు లేక కళావిహీనంగా తయారయింది. ఆయన కుమారుడు చనిపోయిన తర్వాత.. ప్రస్తుతం ఆ ఇల్లు ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉంది. కాళోజీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కూడా భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా కాళోజీ ఇంటిని తీర్చిదిద్దుతామని చేసిన వాగ్దానం నెరవేరలేదు. ఇటీవలే ఇతర రాష్ట్రాలకు చెందిన రచయితలు వరంగల్ జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చి కాళోజీ నివసించిన ఇంటిని చూసేందుకు వెళ్లారు. అంతటి మహనీయుడి ఇల్లు దయనీయ స్థితిలో ఉండడం చూసి విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇంటిని స్వా?ధీనం చేసుకుని స్మారక మందిరంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

# బారికేడ్లను ఢీకొన్న బైకు.. ఇద్దరి మృతి




శంషాబాద్ రూరల్, :సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): అతివేగానికి ఇద్దరు యువకులు బలయ్యారు. బైక్‌తో బారికేడ్లను బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని హైదరాబాద్ - బెంగళూర్ జాతీయ రహదారిపై అర్ధరాత్రి జరిగింది. గండిగూడకు చెందిన కట్ట చింటు (23), మదన్‌పల్లికి చెందిన మంచర్ల అఖిల్ (22) స్నేహితులు. వారిద్దరు బైకుపై వెళ్తుండగా పెద్దషాపూర్ పాత చెక్‌పోస్టు వద్ద బైకు అదుపు తప్పి బారికేడ్లను ఢీకొట్టింది. దీంతో ఇద్దరి తలలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. పెద్దషాపూర్ చెక్‌పోస్టు వద్ద రహదారి విస్తరణ పనులు జరుగుతుండడంతో అక్కడ సిమెంట్ బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాటిని బలంగా ఢీకొట్టడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు గుర్తించారు. మృతుల కుటుంబసభ్యులకు సమాచారం అందించి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చింటు ఓ ప్రైవేటు కంపెనీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తుండగా, అఖిల్ ఎయిర్‌పోర్టు క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. చేతికొచ్చిన పిల్లలు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. అయితే రోడ్డుపై ఎలాంటి హెచ్చరికల బోర్డులు లేకుండా బారికేడ్లను ఏర్పాటు చేయడంతోనే ఈ ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు. బాధ్యుడైన రోడ్డు విస్తరణ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కేసు నమోదు చేసినట్లు సీఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

# 42% బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు!

హైదరాబాద్,:సెప్టెంబర్ 9 (సందేశం టైమ్స్): బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని, అది కూడా చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులు నాలుగు నెలలుగా రాష్ట్రపతి వద్ద పెండిగ్‌లో ఉన్నాయి. ఇటీవల పంచాయతీరాజ్, మునిసిపల్ చట్టాలను సవరిస్తూ మరో రెండు బిల్లులను అసెంబ్లీ ఆమోదించి, గవర్నర్‌కు పంపగా.. అవీ పెండింగ్‌లో ఉన్నాయి. చట్టబద్ధంగా రిజర్వేషన్ కల్పించాలంటే రాష్ట్రపతి, గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులకు ఎవరో ఒకరి వద్ద ఆమోద ముద్ర పడాల్సిందే. వాస్తవానికి బిల్లులకు ఆమోదముద్ర పడకుంటే.. నేరుగా జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావించింది. కానీ, ఎవరైనా కోర్టుకు వెళ్తే ఆ జీవోను కొట్టివేసే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో బిల్లుల ఆమోదం కోసం మరికొంత కాలం వేచి ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. సెప్టెంబరు 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో.. బీసీలకు రిజర్వేషన్ల కల్పన కోసం తాము ఏం చేశామన్నది వివరిస్తూ కొంత సమయం కోరాలని సర్కారు యోచిస్తోంది. ఎంత గడువు కోరదామనే అంశంపైనా తర్జనభర్జన నడుస్తోంది. రెండు లేదా మూడు నెలల సమయం ఇచ్చేందుకు హైకోర్టు అంగీకరిస్తే.. ఎన్నికలు నవంబర్ నెలలో నిర్వహించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.





# క్రీడావార్తలు





## ముంబైలో హాస్పిటల్ ముందు రోహిత్.. అసలేం జరిగింది..?




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ముంబైలోని కోకిలా బెన్ హాస్పిటల్ లోపలికి వెళుతూ రోహిత్ కెమెరాలకు చిక్కాడు. హాస్పిటల్ లోపలికి వెళు తున్న రోహిత్‌ను బయట ఉన్న వారు ప్రశ్నలు అడిగారు. అయితే వారికి సమాధనం చెప్పకుండా రోహిత్ నేరుగా హాస్పిటల్ లోపలికి వెళ్లిపోయాడు. దీంతో రోహిత్ అసలు హాస్పిటల్‌కు ఎందుకు వెళ్లాడనే విషయంపై క్లారిటీ రాలేదు దాదాపు నాలుగు నెలలు క్రికెట్‌కు దూరంగా ఉన్న రోహిత్ శర్మ అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు సన్నద్ధమవుతున్నాడు. ఆసీస్‌తో తలపడే భారత వన్డే జట్టుకు నాయకత్వం వహించబోతున్నాడు. అందుకోసం ఫిట్‌నెస్ టెస్ట్ కూడా పాసయ్యాడు. ఇలాంటి సమయంలో రోహిత్ హాస్పిటల్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. అయితే కుటుంబ సభ్యులు లేదా స్నేహితులను పరామర్శించేందుకే రోహిత్ హాస్పిటల్‌కు వెళ్లి ఉంటాడని చాలా మంది భావిస్తున్నారు %ఇప్పటికే అంతర్జాతీయ టీ-20లు, టెస్ట్ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ఇచ్చిన రోహిత్ పూర్తిగా వన్డేల పైనే దృష్టి సారించాడు. ఈ నేపథ్యంలో ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడు . 2027 వన్డే ప్రపంచకప్ వరకు కొనసాగాలని రోహిత్ కోరుకుంటున్నాడు. అభిమానులు కూడా అదే కోరుకుంటున్నారు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో ఎలా రాణిస్తాడనే దానిపై రోహిత్ భవితవ్యం ఆధారపడి ఉంటుంది.

## ధోనీ నన్ను ఊసరవెల్లిలా మార్చేశాడు.. తన కెరీర్‌పై దినేష్ కార్తీక్ ఏమన్నాడంటే..




టీమిండియా దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ తనను ఊసరవెల్లిగా మార్చేశాడని మాజీ క్రికెటర్ దినేష్ కార్తీక్ అభిప్రాయపడ్డాడు. ధోని కంటే మూడు నెలల ముందు 2004లో కార్తీక్ భారత్ తరపున అరంగేట్రం చేశాడు. అయితే ధోని వచ్చిన తర్వాత జట్టులో చోటు సంపాదించడం కార్తీక్‌కు చాలా కష్టంగా మారిపోయింది. వికెట్, కీపర్ బ్యాటర్‌గా ధోనీ తనదైన ముద్ర వేశాడు. దీంతో అదే పాత్ర పోషించే కార్తీక్ అవసరం పెద్దగా లేకుండా పోయింది తన కెరీర్ ఆరంభ రోజులను దినేష్ కార్తీక్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నాడు. 'ఆ సమయంలో రాహుల్ ద్రవిడ్ వికెట్ కీపింగ్ చేసేవాడు. అయితే ఆ తర్వాత బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని ద్రవిడ్ అనుకున్నాడు. దాంతో జట్టుకు శాశ్వత వికెట్ కీపర్ అవసరం ఏర్పడింది. ఆ అవకాశం నాకు కొద్ది రోజులు మాత్రమే వచ్చింది. ధోనీ రాకతో అంతా మారిపోయింది. ధోనీని అందరూ గ్యారీ సోబర్స్‌తో పోల్చేవారు. దాంతో నాకు అవకాశాలు వచ్చేవి కాదు' అని కార్తీక్ అన్నాడు %'ధోనీ నాకు చాలా నేర్పించాడు. ప్రత్యక్షంగా కాదు.. పరోక్షంగా. ధోనీ ఉండగా జట్టులో చోటు సంపాదించడం కోసం ఊసరవెల్లిలా మారిపోయా. జట్టులో ఓపెనర్‌కు స్థానం ఉంటే, నేను ఓపెనింగ్ చేశాను. మిడిల్ ఆర్డర్‌లో అవసరమైతే, అక్కడ బ్యాటింగ్ చేశాను. కెరీర్ చివరి సంవత్సరాల్లో 6, 7 స్థానాల్లో కూడా బ్యాటింగ్ చేసాను చాలా ఒత్తిడి ఉండేది. చాలాసార్లు ఒత్తిడిలో నా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వలేకపోయాన'ని కార్తీక్ అన్నాడు. టీమిండియా తరపున దినేష్ కార్తీక్ మొత్తం 26 టెస్టులు, 94 వన్డేలు, 60 టీ-20 మ్యాచ్‌లు ఆడాడు.

## నేడు ఆఫ్ఘనిస్తాన్ హాంకాంగ్ ఫస్ట్ మ్యాచ్..ఎవరు గెలుస్తారంటే..



ఆసియా కప్ 2025లో నేడు మొదటి మ్యాచ్ ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య రాత్రి 8 గంటలకు మొదలు కానుంది. అబుదాబిలోని షేక్ జాయెద్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ రెండు జట్లు గ్రూప్ %బీ%లో ఉన్నాయి. ఇందులో శ్రీలంక, బంగ్లాదేశ్ లాంటి బలమైన టీమ్స్ కూడా ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌ను రషీద్ ఖాన్ కెప్టెన్ కాగా, హాంకాంగ్‌కు యాసిమ్ ముర్తజా ఉన్నారు. అయితే ఈ మ్యాచ్ ఎలా ఉ ఒడబోతోంది? వీరిలో గెలిచే ఛాన్స్ ఎవరికి ఎక్కువ ఉందనే విషయాలను ఇప్పుడు చూద్దాం.ఆఫ్ఘనిస్తాన్ ఈ టోర్నమెంట్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. వీళ్ల స్పిన్ బౌలింగ్ లైనప్ అద్భుతమని చెప్పవచ్చు. రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, ముజీబ్ ఉర్ రెహమాన్, అల్లా ఘజన్‌ఫర్ లాంటి స్పిన్నర్లు బ్యాట్స్‌మెన్‌లకు చుక్కలు చూపిస్తారు. షేక్ జాయెద్ స్టేడియం పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది కాబట్టి, వీళ్ల బౌలింగ్ ఇక్కడ ప్రత్యర్థి జట్లకు మరింత ఇబ్బందిగా మారవచ్చు.కానీ, ఆఫ్ఘనిస్తాన్‌కు ఒక సమస్య ఉంది. ఇటీవల జరిగిన ట్రై-సిరీస్ ఫైనల్‌లో పాకిస్తాన్‌తో ఓడిపోయారు. అది కూడా ఘోరంగా 66 పరుగులకే ఆలౌట్ అయ్యారు. వాళ్ల స్టార్ బ్యాట్స్‌మన్ రహ్మానుల్లా గుర్బాజ్ ఫామ్‌లో లేదు, ఇది వాళ్లకు పెద్ద ఆందోళన. ఇబ్రహీం జద్రాన్, సెడికుల్లా అటల్ లాంటి బ్యాట్స్‌మెన్ రాణిస్తున్నారు. ఇబ్రహీం జద్రాన్ ఈ ఏడాది %т%20ల్లో 38.8 యావరేజ్‌తో 132.87 స్ట్రైక్ రేట్‌తో రాణిస్తున్నాడు. మహ్మద్ నబీ, కరీం జనత్ లాంటి ఆల్‌రౌండర్లు జట్టుకు బ్యాలెన్స్ ఇస్తారు.హాంకాంగ్ ఆసియా కప్‌లో ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడింది, కానీ ఒక్కటి కూడా గెలవలేదు. అయినా, వాళ్లు ఈసారి ఆశాభావంతో ఉన్నారు. ఓపెనర్ అంశుమాన్ రథ్ వాళ్లకు చాలా కీలకం. ఈ ఏడాది %т%20ల్లో 726 పరుగులతో 48.4 యావరేజ్, 144.3 స్ట్రైక్ రేట్‌తో రాణిస్తున్నాడు. అతనితో పాటు జీషాన్ అలీ, బాబర్ హయాత్ లాంటి బ్యాట్స్‌మెన్ ఆఫ్ఘనిస్తాన్ స్పిన్ దాడిని ఎదుర్కొవాలి. యాసిమ్ ముర్తజా, ఆయుష్ శుక్లా బౌలింగ్‌లో రాణించాల్సిన అవసరం ఉంది. హాంకాంగ్ బౌలింగ్ లైనప్‌లో స్పిన్ ఆధిపత్యం ఉంది, కానీ ఆఫ్ఘనిస్తాన్ బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేయడం అంత ఈజీ కాదు.షేక్ జాయెద్ స్టేడియం పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది, రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ కష్టమవుతుంది. పొగమంచు కారణంగా ఛేజింగ్ కొంచెం సవాలుగా ఉంటుంది. కాబట్టి టాస్ గెలిచిన జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. ఆఫ్ఘనిస్తాన్ టాస్ గెలిస్తే, వాళ్లు బౌలింగ్ ఎంచుకుని హాంకాంగ్ బ్యాటింగ్‌ను త్వరగా కుప్పకూల్చే ప్లాన్‌లో ఉండొచ్చు. ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ %т%20ల్లో ఇప్పటివరకు 5 సార్లు తలపడ్డాయి. ఆఫ్ఘనిస్తాన్ 3-2తో ఆధిపత్యంలో ఉంది. హాంకాంగ్ చివరిసారిగా 2015లో ఆఫ్ఘనిస్తాన్‌ను ఓడించింది, కానీ అప్పటి నుంచి ఆఫ్ఘనిస్తాన్ బాగా మెరుగైంది. నిపుణుల ప్రిడిక్షన్ ప్రకారం చూస్తే ఆఫ్ఘనిస్తాన్ ఈ మ్యాచ్‌లో ఫేవరెట్. కానీ హాంకాంగ్ చిన్న జట్టు అని తక్కువగా అంచనా వేయలేం. టీ20 మ్యాచులో ఒక్క ఆటగాడు కూడా మ్యాచ్ తీరును మొత్తం మార్చే అవకాశం ఉంటుంది.

## ఆసియా సమరానికి సై




ఇంగ్లండ్‌లో పర్యటన తర్వాత టీమిండియా మరోసారి మైదానంలోకి అడుగుపెట్టబోతోంది. అయితే ఈసారి ఫార్మాట్ మారింది. ధనాధన్ ఆటతో.. ఎడారి దేశంలో తుఫాన్ సృష్టించేందుకు జట్టు సిద్ధమైంది. ఉపఖండ జట్ల మధ్య నేటి నుంచి జరిగే ఆసియా కప్‌లో సూర్యకుమార్ సేన మరింత జోష్‌తో బరిలోకి దిగుతోంది. ట్రోఫీ కోసం ఎనిమిది జట్లు పోటీపడుతున్నా, ఎనిమిది సార్లు విజేత భారతే ఫేవరెట్. స్టార్లు విరాట్, రోహిత్ లేకుండా బరిలోకి దిగుతున్న మన జట్టు.. టోర్నీలో తన పోరును యూఏఈతో బుధవారం ఆరంభించనుంది. ఇక టోర్నీకే హైలైట్‌గా నిలిచే ఇండో-పాక్ సమరం ఈనెల 14న జరగనుంది.దుబాయ్: టీ20 ప్రపంచక్‌పనకు సన్నాహంగా భావిస్తున్న ఆసియాకప్ టోర్నీకి రంగం సిద్ధమైంది. యూఏఈలోని దుబాయ్, అబుధాబిలో మంగళవారం నుంచి ఈనెల 28 వరకు మ్యాచ్‌లు జరుగనున్నాయి. దీంతో రానున్న 20 రోజుల పాటు ఆసియాకు చెందిన ఎనిమిది జట్లు ధనాధన్ ఆటతీరుతో అభిమానులను అలరించబోతున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో అఫ్ఘానిస్థాన్-హాంకాంగ్ జట్లు అబుధాబిలో తలపడనున్నాయి. డిఫెండింగ్ చాంపియన్ భారత్ బుధవారం యూఏఈతో టైటిల్ పోరును ఆరంభించనుంది. గ్రూప్ 'ఎ'లో టీమిండియాతో పాటు పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ ఉండగా.. గ్రూప్ 'బి' నుంచి శ్రీలంక, అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్ పోటీపడుతున్నాయి. ప్రతీ గ్రూప్ నుంచి తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-4కు వెళతాయి.

## పంజాబ్ జట్టు నన్ను అవమానించింది



న్యూఢిల్లీ: ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ లెవెన్ తనను ఎంతో అవమానించిందని వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ క్రిస్ గేల్ ఆవేదన చెందాడు. 2018 నుంచి 2021 వరకు ఆ జట్టుకు ఆడిన సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు గేల్ తెలిపాడు. 'పంజాబ్ జట్టు కారణంగా ఐపీఎల్‌లో నా కెరీర్ అర్ధంతరంగా ముగిసింది. సీనియర్‌గా నాకు ఆ జట్టులో తగిన గౌరవం లభించలేదు. ఆ జట్టు నన్ను చిన్న పిల్లాడిగా భావించింది. కోచ్ కుంబ్లే వైఖరి కూడా బాధించింది' అని ఓ పాడ్‌కాస్టలో నాటి విషయాలను గేల్ గుర్తు చేసుకున్నాడు.

## ఈసారి అల్కారాజే




న్యూయార్క్: ఫెడరర్, నడాల్, జొకోవిచ్‌ల బిగ్ త్రీ శకం ముగిసి కార్లోస్ అల్కారజ్, జానిక్ సినర్ జమానా మొదలైంది. ఒక గ్రాండ్‌స్లామ్ నీదైతే..మరొకటి నాది అన్న చందంగా ఈ ఇద్దరి జోరు నడుస్తోంది. వింబుల్డన్‌లో సినర్ చాంపియన్‌గా ఆవిర్భవిస్తే..ఈ ఏడాది చివరి గ్రాండ్‌స్లామ్ యూఎస్ ఓపెన్‌లో అల్కారజ్ జయకేతనం ఎగుర వేశాడు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో రెండో సీడ్ అల్కారజ్ (స్పెయిన్) 6-2, 3-6, 6-1 6-4తో ఇటలీకి చెందిన టాప్ సీడ్ సినర్‌ను చిత్తు చేశాడు. తద్వారా వింబుల్డన్ తుదిపోరులో సినర్ చేతిలో ఓటమికి అల్కారజ్ బదులు తీర్చుకున్నాడు. రెండున్నర గంటల పోరులో అల్కారజ్ 10 ఏస్‌లతో బెంబేలెత్తించగా.. రెండు ఏస్‌లకే పరిమితమైన జానిక్ నాలుగు డబుల్‌ఫాల్ట్‌లు చేశాడు. 22 ఏళ్ల కార్లోస్‌కిది రెండో యూఎస్ ఓపెన్ టైటిల్. ఈ సీజన్‌లో ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గాడు. మరోవైపు 24 ఏళ్ల సినర్ ఈ ఏడాది ఆస్ట్రేలియన్, వింబుల్డన్ టైటిళ్లను సొంతం చేసుకున్నాడు. అంటే..నాలుగు గ్రాండ్‌స్లామ్‌లను ఇద్దరు చెరో రెండు పంచుకున్నారన్నమాట. ఓవరాల్‌గా అల్కారజ్‌కిది కెరీర్‌లో ఆరో గ్రాండ్‌స్లామ్.యూఎస్ ఓపెన్ విజయంతో అల్కారజ్.. ప్రపంచ నెంబర్‌వన్ ర్యాంక్‌నూ చేజిక్కించుకొని డబుల్ ధమాకా సృష్టించాడు. ఈ టోర్నీకి ముందు అల్కారజ్ రెండో ర్యాంక్‌లో ఉన్నాడు. అతను టాప్ ర్యాంక్‌లోకి రావడం 2023 సెప్టెంబరు తర్వాత ఇదే తొలిసారి. ఇప్పటిదాకా అగ్రస్థానంలో ఉన్న సినర్.. ఫైనల్ ఓటమితో రెండో ర్యాంక్‌కు పడిపోయాడు.

# బిజినెస్



## ఇన్వెస్టర్లకు ఇన్ఫోసిస్ గిఫ్ట్..షేర్ బైబ్యాక్ ప్రకటనతో పుంజుకున్న స్టాక్



పముఖ టెక్ సంస్థ ఇన్ఫోసిస్ మరోసారి తన షేర్‌హోల్డర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. దీంతో సెప్టెంబర్ 9, 2025న, ఇన్ఫోసిస్ షేర్లు ఎన్ఎస్ఈలో ఉదయం 3.63 శాతం పెరిగి, ఒక్కో షేరు రూ.1,485కి చేరాయి . ఈ ఉత్సాహానికి కారణం? కంపెనీ బోర్డు సెప్టెంబర్ 11, 2025న జరిగే సమావేశంలో షేర్ బైబ్యాక్ ప్రతిపాదనను పరిశీలించనుందని సోమవారం సాయంత్రం స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ప్రకటించడం. ఈ నిర్ణయం ఆమోదిస్తే, ఇది ఇన్ఫోసిస్ చేపట్టిన ఐదో షేర్ బైబ్యాక్ అవుతుంది. షేర్ బైబ్యాక్ అనేది ఒక కంపెనీ తన సొంత షేర్లను మార్కెట్ నుంచి తిరిగి కొనుగోలు చేసే ప్రక్రియ. దీనివల్ల మార్కెట్‌లో ఉన్న షేర్ల సంఖ్య తగ్గుతుంది. ఇది కంపెనీ షేర్ ధరను పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాక, ఇది షేర్‌హోల్డర్లకు అదనపు డబ్బును తిరిగి ఇవ్వడానికి ఒక ఛాన్స్ అని చెప్పవచ్చు. సాధారణంగా, బైబ్యాక్ ధర మార్కెట్ ధర కంటే ఎక్కువగా ఉంటుంది, ఇది షేర్‌హోల్డర్లకు ఆకర్షణీయంగా మారుతుంది. షేర్ ధర పెంచడం: షేర్ల సంఖ్య తగ్గడం వల్ల ఒక్కో షేరుకు లాభం పెరుగుతుంది. ఇది కంపెనీ విలువను మెరుగుపరుస్తుంది. షేర్‌హోల్డర్లకు రివార్డ్: అదనపు నగదును షేర్‌హోల్డర్లకు తిరిగి ఇవ్వడం ద్వారా కంపెనీ వారి విశ్వాసాన్ని పెంచుకుంటుంది. ల షేర్లు తక్కువగా విలువైనవని సంకేతం: బైబ్యాక్ చేయడం ద్వారా కంపెనీ తన షేర్లు ప్రస్తుత మార్కెట్ ధర కంటే ఎక్కువ విలువైనవనే సంకేతం ఇస్తుంది. ఇన్ఫోసిస్ గతంలో నాలుగు సార్లు షేర్ బైబ్యాక్‌లు చేపట్టింది. ఈ చరిత్రను చూస్తే, కంపెనీ తన షేర్‌హోల్డర్లకు విలువ ఇవ్వడంలో తన నిబద్ధతను చూపిస్తుంది. 2017: మొదటి బైబ్యాక్‌లో రూ.13,000 కోట్ల విలువైన షేర్లను రూ.1,150 ధరకు తిరిగి కొనుగోలు చేసింది. దాదాపు 11.3 కోట్ల షేర్లు కొనుగోలు చేయబడ్డాయి. 2019: రూ.8,260 కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేసింది. 2021: ఓపెన్ మార్కెట్ బైబ్యాక్‌లో రూ.9,200 కోట్ల విలువైన షేర్లను రూ.1,750 ధరకు కొనుగోలు చేసింది.

## కొనసాగుతున్న లాభాలు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించవచ్చనే అంచనాలు మదుపర్లలో విశ్వాసాన్ని కలిగించడంతో సూచీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన విడుదల కాబోతున్న ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా అంచనాలకు అనుగుణంగానే ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇక, జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు దేశ అభివృద్ధికి సహకరిస్తాయని విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో కొనసాగుతున్నాయి సోమవారం ముగింపు (80, 787)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల




లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ఒక దశలో దాదాపు 350 పాయింట్లు లాభపడి 81 వేల మార్క్‌ను కూడా క్రాస్ చేసింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 190 పాయింట్ల లాభంతో 80, 978 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 54 పాయింట్ల లాభంతో 24, 827 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో ఇన్ఫోసిస్, టాటా ఎలాక్సి, గ్లెన్‌మార్క్, విప్రో, పీబీ ఫిన్‌టెక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పేటీఎమ్, సీజీ పవర్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, సీజీ కన్స్యూమర్, డెలివరీ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 32 పాయింట్ల స్వల్ప నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 15 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.07గా ఉంది.

## ఆర్థిక మాంద్యం అంచున అమెరికా

న్యూయార్క్: ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మరో ముప్పు ముంచుకొస్తోందా..? అగ్రరాజ్యం అమెరికా మళ్లీ ఆర్థిక మాంద్యంలోకి జారుకోనుందా..? అవుననే అంటున్నారు పలువురు విశ్లేషకులు. ప్రస్తుత స్థూల ఆర్థిక గణాంకాలను బట్టి చూస్తే అమెరికా మాంద్యం అంచుల్లో ఉందని అంతర్జాతీయ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ హెచ్చరించారు. యూఎస్ జీడీపీలో మూడో వంతు (33.33 శాతం) ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుంది లేదా జారుకునేందుకు అధిక అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు. మరో మూడో వంతు నిలకడగా సాగుతుండగా.. మిగతా మూడో వంతు మాత్రమే పురోగమిస్తోందన్నారు. రాష్ట్రాల వారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందన్నారు. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుదిపివేసిన విషయం తెలిసిందే. ధరలు మళ్లీ పైపైకి: అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు మళ్లీ పెరుగుతున్నాయని.. త్వరలోనే విస్మరించలేని స్థాయికి ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. ధరాభారం కారణంగా అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా తగ్గిందని, వినియోగదారుల వ్యయ వృద్ధి 2008-09 ఆర్థిక సంక్షోభ కాలం నాటి కనిష్ఠ స్థాయికి జారుకుందన్నారు. ఈ జూలై లో అమెరికాలో వినియోగదారు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం మరో 0.2 శాతం పెరిగి 2.7 శాతానికి చేరుకుంది. వచ్చే ఏడాదికాలంలో సూచీ 4 శాతానికి ఎగబాకవచ్చని జాండీ అంచనా. తత్ఫలితంగా అమెరికన్ల కొనుగోలు శక్తి మరింత




తగ్గిపోవచ్చని జాండీ అన్నారు. మాంద్యం అంటే: వరుసగా రెండు త్రైమాసికాల పాటు జీడీపీ వృద్ధి రేటు క్షీణిస్తే (రుణాత్మక స్థాయికి పడిపోవడం) ఆ దేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకున్నట్లుగా పరిగణిస్తారు. ట్రంప్ సుంకాల యుద్ధం ఫలితంగా ఈ ఏడాది తొలి త్రైమాసికం (జనవరి-మార్చి)లో అమెరికా జీడీపీ 0.50 శాతం క్షీణించగా.. రెండో త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో మాత్రం 3.3 శాతం వృద్ధిని నమోదు చేయగలిగింది. అంటే, ప్రస్తుతం అమెరికా పరిస్థితి చావు తప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఉంది. పెరుగుతున్న ధరలు, సుంకాలతో పెరిగిన వాణిజ్య అనిశ్చితి, తగ్గుతున్న కొనుగోళ్లు ముున్ముందు త్రైమాసికాల్లో ఆ దేశ జీడీపీని మాంద్యంలోకి నెట్టవచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 9న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 08, 370కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 99, 350కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 08, 520కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 99, 490కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 08, 370కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 99, 350కి చేరింది వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

## బంగారం సరికొత్త రికార్డు



న్యూఢిల్లీ: పసిడి పరుగు ఆపనంటోంది. ఫ్యూచర్స్ మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర సరికొత్త జీవితకాల గరిష్ఠానికి చేరుకుంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీ (ఎంసీఎక్స్)లో అక్టోబరు డెలివరీ కాంట్రాక్టు ధర రూ.452 పెరిగి రూ.1,08,180కి చేరగా.. డిసెంబరు డెలివరీ కాంట్రాక్టు రేటు సైతం రూ.370 ఎగబాకి రూ.1.09 లక్షలు దాటింది. కిలో వెండి డిసెంబరు కాంట్రాక్టు ధర కూడా రూ.1,703 పెరుగుదలతో రూ.1,26,400 పలికింది.

## ఎఫ్ఎంసీజీకి ఎంఆర్‌పీ తంటా




ఎఫ్ఎంసీజీ కంపెనీలు ఈ నెల 22 నుంచి తగ్గించిన జీఎస్‌టీ రేట్లను అమలు చేయటంపై మల్లగుల్లాలు పడుతున్నాయి. ఇప్పటికే గిడ్డంగులు, కిరాణా దుకాణాల్లో పాత ఎంఆర్‌పీతో ఉన్న వస్తువులపై కొత్త రేట్లను ఎలా అమలు చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నాయి. దీంతో పాత ఎంఆర్‌పీ రేట్లపై డిస్కౌంట్‌తో అమ్మేందుకు అనుమతించాలని ప్రభుత్వాన్ని కంపెనీలు కోరుతున్నాయి. కొన్ని రిటైల్ చెయిన్స్ అయితే ఇందు కు ఇప్పటికే సిద్ధమయ్యాయి. 'ఖాతాదారుడికి ఇచ్చే తుది బిల్లులో ప్రభుత్వం తగ్గించిన జీఎస్‌టీ రేటును డిస్కౌంట్ రూపంలో తగ్గించి ఇస్తాం' అని వీమార్ట్ సీఎండీ లలిత్ అగర్వాల్ తెలిపారు. 'ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఈ సరుకులపై ఏమి చేయాలి? అనే ఆలోచిస్తున్నారు' అని ఇమామీ కంపెనీ వైస్ చైర్మన్, ఎండీ హర్షవర్ధన్ అగర్వాల్ తెలిపారు. మారిన జీఎస్‌టీ రేట్లకు అనుగుణంగా కొత్త ఎంఆర్‌పీతో వస్తువులను మార్కెట్లో విడుదల చేసేందుకు కొద్దిగా సమయం పడుతుందని కంపెనీలు చెబుతున్నాయి. వచ్చే నెల తొలి వారం లేదా మధ్య నాటికి గానీ ఇది సాధ్యం కాదని గోద్రెజ్ కన్స్యూమర్ ఎండీ, సీఈఓ సుధీర్ సేనాపతి చెప్పారు. దీంతో తగ్గిన జీఎస్‌టీ రేట్లను వినియోగదారులకు బదిలీ చేయడంలో కొన్ని స్వల్పకాలిక అవాంతరాలు తప్పక పోవచ్చన్నారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006